# పౌలు, అపొస్తలునిగా పిలువబడినవాడు

## (Paul, called to be an Apostle)

### ఉపోద్ఘాతం

కొరింథీ పత్రికలను పరిచయం చేసే మొదటి పాఠంలో, ఈ పత్రికలు అపొస్తలుల కార్యముల గ్రంథమందలి లూకా రచనలోనికి ఎలా సరిపడగలవో నేర్చుకున్నాం. అపొస్తలుల కార్యములలో వాటి కాల క్రమానుసారమైన, భౌగోళికపరమైన మరియు వ్యక్తిగతమైన కథనాలు నమోదు చేయబడ్డాయి. 1వ కొరింథీ పత్రిక నుండి 2వ కొరింథీ పత్రికకు మన అభ్యాసంలో మనం ముందుకు వెళ్లుచుండగా అపొస్తలుల కార్యములయందలి కథనాలతో మనం సంబంధాన్ని కలిగియుండాలి. పత్రికలలోని సమయం, స్థలము మరియు వృత్తాంతము అపొస్తలుల కార్యముల వృత్తాంతముతో పెనవేసుకొని ఉన్నాయి. కొరింథీ పత్రికలు వృత్తాంతముల గుణలక్షణాలను కలిగి యున్నాయి. కాబట్టి, పత్రిక చదువుటకు బైబిలు వ్యాఖ్యాన సూత్రాలను అన్వయించుటలో మనం మొదటి పాఠములో చెప్పబడిన సూత్రాలను అన్వయించవలసిన అవసరంఉంది. అయిననూ, ఒక వృత్తాంతమును చదవడానికి కూడా మనం సూత్రాలను అన్వయించాలని కోరబడుతున్నాం.

ఈ పాఠముల రచయిత అపొస్తలుల కార్యముల పఠనము కొరకు, ''యేసుక్రీస్తు ద్వారా దేవుని సువార్తీకరణ'' అనే పుస్తకాన్ని రచించారు. **"ఒక వృత్తాంతాన్ని చదవ డమెలా"** అనే మూడవ పాఠాన్ని 1వ భాగంలో చూడండి. క్రింద ఉన్నది ఆ పాఠంలో నుండి **సంగ్రహించబడినదే:**

బైబిలు సాహిత్యమంతటిలో మనం నిర్మాణాన్ని మరియు సారాంశాన్ని చూస్తాము. సారాంశం మన కొరకే. సారాంశమంతయు, వేదాంతము-నైతికత-సాధకము అను మూడు విభాగాలలో ఒక విభాగానికి చెందుతుంది.

రచనలన్నియు మూడు ప్రాథమిక భాగాలను కలిగియుంటాయి:

1. పాత్రధారులు: కథా నాయకుడు- విరోధి (ప్రతి నాయకుడు) - ఏదో ఒక పక్షం వహించువారు (కథలో గల ఇతర ముఖ్య పాత్రధారులు).
2. ఇతివృత్త రచన: (ఏమి జరుగుచున్నది - అంశము)
3. ఇతివృత్త తీర్మానము: (చివరిలో పరిష్కారము కొరకు తీర్మానము చేయుట)

బైబిలు వృత్తాంతములో, దేవుడు కథానాయకుడు మరియు సాతాను విరోధి. నేను వ్రాసిన **"దేవుని రాజ్యము"** అనే పుస్తకములో 1వ భాగము - ''దేవుని గూర్చిన సత్యము'' మరియు 2వ భాగము -''లోకాన్ని పాలించే సాతాను, పనిచేయు చున్న సాతాను''ను చూడండి. బైబిలు వృత్తాంతమునందున్న అన్ని ఇతర పాత్రలు దేవునితో గాని లేదా సాతానుతో గాని సంబంధమును కలిగియున్నవి. వారు ఏదో ఒక పక్షం వహించువారు (agonists). మనమంతా వారిలో ఒకరము.

కొరింథీ పత్రికల యొక్క మన అధ్యయనంలో పాత్రధారులు తమ్మును తాము దేవునితో గాని సాతానుతో గాని ఎలా చేర్చుకుంటారో మనం గుర్తించాలని కోరు తున్నాము. క్రీస్తుయేసు, అపొస్తలుడైన పౌలు ద్వారా కొరింథులో తన తండ్రి చిత్తాన్ని సంపూర్తి చేయడానికి ప్రయత్నిస్తుండగా మనం దేవుని వ్యూహరచనను అభ్యాసం చేస్తాము (1 కొరింథీ. 1:1). అయినప్పటికినీ, విరోధి లేకుండా కథ ఉండదు. ఈ పత్రికలలో కనిపిస్తున్నట్లుగా, ఈ కథలో సాతాను ఉనికి ఎల్లప్పుడు చురుకుగా ఉంటుంది. 1 కొరింథీ. 5:5; 7:5; 2 కొరింథీ. 2:11; 11:3, 14, 15; 12:7 చూడండి. దేవుడు తన పిల్లలుగా సృజించిన ప్రజల్ని అపవాది తనవారినిగా చేసుకోవాలని దేవుని వ్యూహరచనను చెడగొడుతుంటాడు:

> *కావున మీరు వారి మధ్య నుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. -మరియు నేను మిమ్మును చేర్చు కొందును, మీకు తండ్రినైయుందును, మీరు* ***నాకు కుమారులును కుమార్తెలునై*** *యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు.* *2 కొరింథీ. 6:17, 18.*

దేవుని రాజ్యాన్ని ప్రకటించడానికి దేవుడు క్రీస్తు ద్వారా పౌలును కొరింథుకు పంపించాడు (అపొ. కార్య. 20:25; 1 కొరింథీ. 4:20; 15:22-24)."Vine's Expository Dictionary of Biblical Words" ప్రకారం, ''అపోస్టొలాస్'' (apostolos) అనే గ్రీకు పదం ''అపొసల్'' (apostle) అనే ఇంగ్లీషు పదంగా భాషాంతరం చేయబడింది. ఇది రెండు పదాల నుండి వచ్చింది, ''అపొ'' (apo) అంటే **"నుండి"** (from) అని అర్థం. ''స్టెల్లొ'' (stello) అంటే **"పంపించుట"** (to send) అని అర్థం. మన కొరింథీ పత్రికల అభ్యాసంలోని ఈ పదం పౌలుకు సంబంధించినదైయుండగా మనం ఈ పదం యొక్క శక్తిని గూర్చి మరియు అర్థాన్ని గూర్చి బహు జాగ్రత్త గలవారమై యుండాలి. పరిశుద్ధాత్మ ప్రేరేపణ వలన ఈ పత్రికలను వ్రాయునట్లు పౌలును నడిపించడం చేత యేసుక్రీస్తు దేవుని చిత్తాన్ని జరిగించడానికి పనిచేస్తున్నాడనే వాస్తవాన్ని మనం ఏ మాత్రం మరచిపోకూడదు (1 కొరింథీ. 2:10-13).

''ఇతివృత్త తీర్మానము'' (plot resolution) ను ఒక స్థాయికి తీసుకొని వచ్చుటకు పౌలు పత్రికలను వ్రాసాడు. ఒక సమస్య పెరిగి పెద్దదిగా మారింది. అయితే అతడు ఆ సమస్యను పరిష్కరించుటను బట్టి దేవుని వ్యూహరచనను ముందుకు తీసుకొని వెళ్లాలని ప్రయత్నించుచున్నాడు. కొరింథులో దేవుని చిత్తాన్ని యేసు సంపూర్తి చేయకుండా ఆపడానికి సాతాను ప్రయత్నించాడు.

మొదటిగా, సమాజ మందిరంలో పౌలు ప్రసంగాన్ని అడ్డుకొనుటకు కొంతమంది మెడవంచని యూదులను అపవాది వాడుకోవాలని ప్రయత్నించాడు. యేసు జోక్యం చేసుకొని పౌలును శారీరక హాని నుండి కాపాడెను (అపొ. కార్య. 18:9-11). దేవుని రాజ్యాన్ని ప్రకటించి క్రీస్తుసంఘాన్ని కట్టడానికి ఆయన పౌలును అక్కడికి పంపించాడు. అందువలన సభ్యులు సాతాను రాజ్యంలో నుండి క్రీస్తు రాజ్యంలోనికి బదిలీయై దేవుని కుమారులుగాను, కుమార్తెలు గాను గుర్తించబడతారు (అపొ. కార్య. 26:18).

యేసు పౌలు పని ద్వారా విజయుడైయ్యాడు; అయినా సరే, సాతాను ఎప్పుడూ విడిచిపెట్టడు. ఈ పత్రికలలోని వృత్తాంతమునందు సాతాను పక్షపువారెవరో మనం గుర్తించాల్సిన అవసరం ఉంది. సంఘాన్ని చీల్చడానికి కొంత మంది ప్రజల్ని ఉపయోగించుటకు సాతాను పథకం వేసాడు. ఒకే ఒక్క కథానాయకుడు -దేవుడు మరియు ఒకే ఒక్క విరోధి -సాతాను ఉండటం జరుగుతుందని మన మెల్లప్పుడూ జ్ఞాపకం ఉంచుకోవాలని కోరుతున్నాం. యేసుక్రీస్తు దేవుని చిత్తాన్ని జరిగించడానికి పని చేస్తున్నాడు. పౌలు తన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క చిత్తాన్ని జరిగించడానికి పని చేస్తున్నాడు. దేవుడు యేసు సంఘసభ్యులకు తండ్రిగా ఉండాలనేది ఆయన చిత్తమైయుండెను మరియు ఆయన చిత్తమైయున్నది.

> *దేవతలనబడినవారును ప్రభువులనబడిన వారును అనేకులున్నారు. ఆకాశమందైనను భూమి మీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయన నుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; మనము ఆయన ద్వారా కలిగినవారము.* *1 కొరింథీ. 8:5, 6.*

## పాఠం

ఇశ్రాయేలీయులకు దేవుని రాజ్యాన్ని యేసు ప్రకటిస్తుండగా తాను భూమి మీద పరిచర్య చేస్తున్న కాలంలో ఆయన ఒక "అపొస్తలుల సంచారపాఠశాల" (mobile apostle school) ను నిర్వహించెను (లూకా 6:12-16). కొంత ప్రాథమిక శిక్షణ మరియు "విశ్వాస నిర్మాణపు" సాధకముల తర్వాత ఆయన రాజ్యమును ప్రకటించడానికి ఈ పన్నెండు మంది మనుష్యులను పంపించాడు (లూకా 8:22-25; 9:1-6). అయితే ఇస్కరియోతు యూదా ఈ తరగతిలో తప్పిపోయాడు. అతడు మత్తీయ చేత భర్తీ చేయబడ్డాడు, ఈ వ్యక్తి బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్య కాలం నుండి యేసు పునరుత్థానం వరకు చురుకైన శిష్యుడైయుండెను (అపొ. కార్య. 1:1-26). పౌలు పన్నెండు మందిలో ఒకడు కాదు (1 కొరింథీ. 15:7-11). కొరింథులో "మొదట యూదునికి తరువాత అన్యునికి" ఉన్న తన పరిచర్యను చెడగొట్టుటకై సాతాను యొక్క "దొంగ అపొస్తలులు"కు అతని ఆలస్యపు పిలుపు (late calling) ద్వారాన్ని తెరిచింది (2 కొరింథీ. 11:13-15; 12:11-13).

పన్నెండు మంది దేవుని కుమారుడ్ని తమకు బోధకునిగా కలిగియున్నప్పటికిని, ఈ అంత్య దినముల సమయంలో దేవుని చిత్తాన్ని నెరవేర్చు కర్తవ్యాన్ని బట్టి యేసు వారిని నమ్మలేదు (1 కొరింథీ. 10:11). "తండ్రి యొద్ద నుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త అనగా తండ్రి యొద్ద నుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును" (యోహాను 15:26) అని ఆయన అపొస్తలులకు చెప్పాడు.

యేసు అధిపతిగాను రక్షకునిగాను పరలోకానికి తిరిగి వెళ్లిన తర్వాత దేవుని కొరకైన ఆయన పరిచర్యను ముందుకు తీసుకుని వెళ్ల నిమిత్తం యేసు అపొస్తలులను ఉపయోగించిన దానిని గూర్చి మనం ఆలోచించుటకు ఈ క్రింద కొన్ని విషయాలు ఉన్నాయి (అపొ. కార్య. 5:31; 7:55, 56).

1. సీమోను పేతురుకు సహోదరుడైన అంద్రెయ బాప్తిస్మమిచ్చు యోహానుకు శిష్యుడు. అతడు మరియు కొంతమంది ఇతరులు మెస్సీయా కోసం ఎదురు చూస్తున్నారు. నజరేయుడైన యేసును చూసి "ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల" అని యోహాను చెప్పినప్పుడు, వెంటనే వారు "మేము మెస్సీయను కనుగొంటిమి" అని ప్రకటించారు. యోహాను 1:35-46 చూడండి. అపొస్తలులుగా సేవ చేయునట్లు తర్ఫీదు పొందడానికి పన్నెండు మందిలో పదకొండు మంది మాత్రమే సరియైన రకపు ప్రజలని యేసుకు తెలుసు. ఇశ్రాయేలుకు దేవుని రాజ్యాన్ని తిరిగి తీసుకువచ్చు మెస్సీయ కోసం వారు తీవ్రంగా ఎదురుచూచుచున్నారు (అపొ. కార్య. 1:4-8). అలాగే ఇస్కరియోతు యూదా అపవాదియని, అతడు ప్రవచనం నెరవేర్పు కొరకు పని చేస్తాడని కూడా యేసుకు తెలుసు (యోహాను 6:70, 71).
2. యేసు ఏ రకమైన ప్రత్యేక వరాలతో అపొస్తలుల గుణాన్ని గాని వ్యక్తిత్వాన్ని గాని మార్చలేదు. ప్రతివాడు తన స్వంత "స్వభావాన్ని" వృద్ధి చేసుకున్నాడు. అనేక జీవిత అనుభవాలలో దైవ శక్తిని చూచిన తర్వాత కూడా, పేతురు తనకు యేసు ఎవరో తెలియదని అబద్ధమాడాడు (యోహాను 18:27). మూడు సంవత్సరాల తీవ్రమైన శిక్షణను అపొస్తలులు పొందినప్పటికిని, వారంతా కలిసి చేసిన చివరి పస్కా విందు నొద్ద వారిలో ఎవరు గొప్పవారో అని తర్కించు కోవడాన్ని యేసు చూసాడు (లూకా 22:24). సందేహంలేదు, వారు యేసుతో పాటు ఉన్నారు గనుక ప్రతిఫలంగా వారు విశ్వాసములోను తెలివిలోను జ్ఞానములోను వృద్ధి చెందారు; కాని అప్పటికి వారు విశ్వాసం ద్వారా కృపచేత రక్షించబడిన పాపులై యున్నారు (ఎఫెసీ. 2:8). క్రైస్తవులందరివలెనె వారు కూడా ఈ క్రింది విషయాలను గ్రహించి విశ్వాసముంచవలసిన వారైయున్నారు:

ఎ. దేవుని రాజ్యము ఆత్మ సంబంధమైనదియు మరియు శక్తివంతమైనదియునై యున్నది (1 కొరింథీ. 4:20). యేసు ఇప్పుడు ప్రభువును క్రీస్తునైయున్నాడు (అపొ. కార్య. 2:36).

బి. యేసు నామములో కడుగబడి, పరిశుద్ధపరచబడి నీతిమంతులుగా తీర్చబడిననమ్మకస్థులైన దేవుని పిల్లలచేత దేవుని రాజ్యము స్వతంత్రించు కొనబడగలదు (1 కొరింథీ. 6:9-11; 15:50; 2 కొరింథీ. 5:16-21).

సి. యేసు రెండవసారి తన ప్రత్యక్షతను చూపించేటప్పుడు, మృతుల పునరుత్థానం మరియు తీర్పు ఉంటుంది. అప్పుడు ఆయన తన రాజ్యాన్ని తిరిగి దేవుని యొద్దకు తీసుకొని వెళ్తాడు (1 కొరింథీ. 15:20-28, 42-44).

3. చివరికి, అపొస్తలులు మెస్సీయను గూర్చి మరియు ఆయన రాజ్యమును గూర్చి పైన చెప్పబడిన వాటిని గ్రహించి వాటియందు విశ్వాసముంచారు. మరణ భయమును జయించునట్లు వారు బలపరచబడ్డారు, అందువలన తమ విశ్వాసమును ప్రకటించు సవాలును ఎదుర్కొన గలరు (అపొ. కార్య. 5:29-42). అయిననూ, వారు క్రైస్తవులందరివలె తమ ఆత్మీయ ఎదుగుదల కోసం మరియు క్షేమం కోసం యేసు క్రీస్తు యాజకత్వము ద్వారా దేవుని క్రొత్తనిబంధన ఆశీర్వా దములను పొందవలసినవారైయుండిరి (2 కొరింథీ. 3:4-6). వారు ఇంకా "క్రీస్తులో, ఆదామునందు"న్నారు (1 కొరింథీ. 15:45-49). అపొస్తలుడైన పౌలు చెప్పినట్లుగా, "ఒక వేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేనే భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరమును నలగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను" (1 కొరింథీ. 9:27). పేతురు అన్యులతో కలిసితినే విషయానికి సంబంధించి తాను ముందుగానే కలిగిన ఒక అభిప్రాయాన్ని జయించడానికి, అతడు ఒక ప్రత్యేక దర్శనాన్ని పొందిన తర్వాత కూడా, అదే అభిప్రాయము అతడ్ని ఓడించింది (అపొ. కార్య. 10:9-16; గలతీ. 2:11-14).

4. యేసు పరలోకానికి ఆరోహణమైనప్పుడు, అపొస్తలులు తమకు తాముగా దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి ఇంకా సిద్ధంగా లేరు. వారు పరిశుద్ధాత్మ నడిపింపు లేకుండా "గ్రుడ్డివాడు గ్రుడ్డివాడ్ని నడిపించే" పరిస్థితిని కలిగియున్నారు (యోహాను 18:12-15). యేసు వెళ్ళిపోవటం, పరిశుద్ధాత్మ ప్రత్యక్షము కావడానికి ఒక కారణం. దేవుని సువార్తీకరణ కార్యక్రమాన్ని యేసు అపొస్తలుల పర్యవేక్షణలో ఉంచగలగటానికి కేవలం ఇది మాత్రమే మార్గము (యోహాను 16:5-11). అలాగే ఆయన వెళ్లడానికి కూడా మరికొన్ని ఇతర మంచి కారణాలు ఉన్నాయి (యోహాను 14:12-14).

5. యేసు ఎందుకని పౌలును అన్యజనులకు అపొస్తలునిగా నియమించెను? ఆయన మనకు కారణాన్ని ఇవ్వలేదు గనుక బహుశ, పౌలు నుండి కొంచెం చిన్న సహాయంతో మనస్వంత ఊహానుపయోగించాల్సిన అవసరంఉంది. మనం ఒకటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలము అదేమిటంటే, యేసు ఒక జ్ఞానయుక్తమైన నిర్ణయాన్ని తీసుకున్నాడు (అపొ. కార్య. 9:15, 16).

ఎ. పౌలు, "పూర్వము దూషకుడు, హింసకుడు, హానికరుడు" అయిన ప్పటికిని, అతడు మహాసభవారితో ఇలా అన్నాడు, "సహోదరులారా, నేను నేటి వరకు కేవలము మంచి మనస్సాక్షి గలవాడనై దేవుని యెదుట నడుచుకొను చుంటిని" (1 తిమోతి 1:13; అపొ. కార్య. 23:1). పౌలు ఇష్టపూర్వకంగా తన మనస్సాక్షిని అతిక్రమించలేదు, అయినప్పటికినీ అతడెల్లప్పుడూ సరియైనవి చేశాడని దీని అర్థం కాదని అతడు తెలుసుకున్నాడు (1 కొరింథీ. 4:4).

బి. పౌలు కూడా మెస్సీయా కోసం ఎదురు చూస్తున్నాడు; కాబట్టి, నజరేయుడైన యేసే మెస్సీయా అని అతడు గుర్తించిన వెంటనే తన పాప క్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందాడు. యేసు దేవుని కుమారుడని అతడు సమాజ మందిరములో ప్రకటించడం ప్రారంభించాడు (అపొ. కార్య. 9:17-22). అతడు పరిశుద్ధాత్మతో నింపబడ్డాడని దయచేసి గమనించండి.

సి. బలమైన రాజకీయ నాయకులు మరియు రాజుల సముఖములో పౌలు సౌఖ్యవంతంగా ఉండెను (అపొ. కార్య. 26:1-3).

డి. యేసు మొదట పన్నెండు మందిని ప్రకటించడానికి పంపినప్పుడు వారేమై యుండాలని ఆయన సూచించాడో పౌలు అలాగే ఉండెను. "గనుక పాముల వలె వివేకులును పావురము వలె నిష్కపటులునై యుండుడి" (మత్తయి 10:16). తమ పొట్టకూటి కోసం "మత వ్యాపారం"లో ఉన్న ప్రజల్ని గూర్చి పౌలు రోమా క్రైస్తవులకు చేసిన హెచ్చరికలో పైన చెప్పబడిన వాక్యాన్ని వేరే విధంగా అతడు మరొక సారి చెప్పాడు (రోమా 16:19). "అతిశయ కారణము వెదకువారు ఏ విషయములో అతిశయించుచున్నారో, ఆ విషయములో వారును మా వలెనేయున్నారని కనబడు నిమిత్తము వారికి కారణము దొరక కుండ కొట్టి వేయుటకు" పౌలు ప్రయత్నించుచుండగా అతని వివేకము మన మనసులో నాటుకుంటుంది (2 కొరింథీ. 11:12).

ఇ. పౌలు తన అంతరంగ/బాహ్య పురుషుని గురించి అతి జాగ్రత్తపరుడైన తలాంతు గల వ్యక్తి, కష్టించి పనిచేసే వ్యక్తి, ధైర్యవంతుడు మరియు ప్రేమించు క్రైస్తవుడు. దమస్కు దారిలో అతడు వుండగా యేసు పిలిచినప్పుడు అతడు స్వార్థ రహిత త్యాగానికి

సిద్ధమయ్యాడు మరియు సంవత్సరాలు గడుస్తుండగా అతడు దానిని మరింత చక్కగా చేసాడు. అతడు పౌలును ప్రకటించలేదు.

*అంధకారములోనుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తు నందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను. గనుక మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదు గాని, క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము. అయినను ఆ బలాధిక్యము* ***మా మూలమైనది కాక*** *దేవునిదై యుండునట్లు* ***మంటి ఘటములలో*** *ఈ ఐశ్వర్యము మాకు కలదు. 2 కొరింథీ. 4:6, 7*

## చర్చ కోసం ప్రశ్నలు

1. మనం అపొస్తలుల కార్యములలోని రచనలతో పాటు కొరింథీ పత్రికలను కలిపి ఎందుకు చదవాలి?
2. బైబిలు రచనలలో ఉన్న కథానాయకుడ్ని మరియు విరోధిని గుర్తించండి.
3. మానవాళి యొక్క దేవుని సృష్టిలో ఉన్న ఆయన వ్యూహరచన మరియు మనం జీవిస్తున్న లోకము పట్లనున్న ఆయన వ్యూహరచన ఏమిటి?
4. "అపొస్తలుడు" అనే పదాన్ని నిర్వచించండి.
5. "ఇతివృత్త తీర్మానము" అనే పదజాలం కొరింథీ పత్రికలకు ఎలా సంబంధించినదై ఉంటుంది?
6. యేసు రాజ్యాన్ని ప్రకటించుచుండగా "అపొస్తలుల సంచార పాఠశాల"ను ఆయన ఏ భావంతో నిర్వహించాడు?
7. పన్నెండు మందిలో అద్భుతరీతిగా యేసు మార్చినది ఏమిటి?
8. స్పష్టతకై అపొస్తలులకు బలంగా అవసరమైన కొన్ని విశ్వాస సంగతులను పేర్కొనండి.
9. యేసు ఆరోహణమైన తర్వాత అపొస్తలులకు పరిశుద్ధాత్మ సహాయం ఎందుకు అవసరమయ్యింది?
10. అన్యజనులకు అపొస్తలునిగా యేసు పౌలును ఎందుకు ఎంపిక చేసుకోవలసి వచ్చెనో క్లుప్తంగా కొన్ని మాటలు వ్రాయండి.